Machilipatnam
vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా... దీపావళి... సంక్రాంతి...
క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును

బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.

# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 7 సంచిక : 230
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
ఆదివారం 22 జనవరి 2024

## గవర్నర్ తో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా భేటీ

● జాతీయ ఓటరు దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని వినతి



**విజయవాడ,కలంకౌంటర్ :** ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ అహ్మద్ తో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఆదివారం విజయవాడ రాజ్ భవన్ వేదికగా వీరి భేటీ జరిగింది. జనవరి 25వ తేదీన నిర్వహించే జాతీయ ఓటరు దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని మీనా గవర్నర్ కు విన్నవించారు. ఈ సందర్భంగా విభిన్న అంశాలు చర్చకు వచ్చాయి. 2024 సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్న మవుతున్న తరుణంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతున్న అంశాలను, పలు కార్యకలాపాలను మీనా గౌరవ గవర్నర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఓటర్ల తుది జాబితా విడుదలకు సంబంధించి ఎన్నికల సంఘం ప్రణాళికను వివరించారు. ఈ సమావేశంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘల్ ఉన్నారు.

## రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారు

● ఏపీపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం ● ఒక్కసారైనా ప్రత్యేక హోదా కోసం ఉద్యమం చేశారా?
● ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల




**విజయవాడ,కలంకౌంటర్ :** రాష్ట్ర ప్రయోజనాలను సీఎం జగన్ మోహన్ రెడ్డి తాకట్టు పెట్టారని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై. ఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కోసం ఎంతోమంది త్యాగం చేశారని, వేలాది మంది ఇక్కడకు తరలి వచ్చారన్నారు. వారందరికీ వైఎస్ బిడ్డగా తాను తల వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. షర్మిల ప్రసంగం సమయంలో సీఎం... సీఎం అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఏపీసీసీ చీఫ్‌గా షర్మిల ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీసీసీ తీర్మానాన్ని గిడుగు రుద్రరాజు చదివి వినిపించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ఏపీపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం ఉందన్నారు. రాజధాని కట్టడానికి కూడా డబ్బుల్లేవని, ఏపీలో ఉద్యోగుల జీతాలకు కూడా డబ్బులు లేని పరిస్థితి ఉందని చెప్పారు. ఏపీలో ఎక్కడ చూసినా దోచుకోవడం, దాచుకోవడం మాత్రమేనని అన్నారు. ఏపీలో మైనింగ్, ఇసుక మాఫియా రెచ్చిపోతుందన్నారు.ఏపీలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయని చెప్పారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడం పాలకులకు చేతకాలేదన్నారు. ప్రత్యేక హోదా వచ్చి ఉంటే వేలాదిగా ఉద్యోగాలు వచ్చేవని చెప్పారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ ప్రత్యేక హోదా కోసం మూకుమ్మడి రాజీనామా చేస్తామన్నారని, కానీ జగన్ అధికారంలోకి

- 2లో

## చంద్రబాబును సీఎంను చేయాలన్నదే షర్మిల లక్ష్యం

● షర్మిల వాడిన భాష, యాస సరికాదు ● ఏపీలో ఉనికి లేని పార్టీ కాంగ్రెస్ ● రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



**గుంటూరు,కలంకౌంటర్ :** టీడీపీ అధినేత చంద్రబాబును ఎలా సీఎంను చేయాలన్నదే షర్మిల లక్ష్యంగా కనిపిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఏపీలో ఉనికి లేని పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి, వైఎస్సార్ కుటుంబానికి అన్యాయం చేసిందన్నారు. సజ్జల ఆదివారం మీడియాతో మాట్లాడుతూ 'షర్మిల వాడిన భాష, యాస సరికాదు. వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. వైఎస్సార్ వారసుడిగా సీఎం జగన్ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని, వైఎస్సార్ మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ ఇబ్బందులకు గురి చేసిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌పై పెట్టినవి అక్రమ కేసులని గులాం నబీ ఆజాదే చెప్పారు. వైఎస్సార్ పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చింది కాంగ్రెస్సే అని స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ పార్టీ గురించి షర్మిలకు ఏం తెలుసు?..** షర్మిల తెలంగాణ నుంచి ఏపీకి హఠాత్తుగా ఎందుకొచ్చారు. ఆ పార్టీ తరపున షర్మిల ఇక్కడకు వచ్చి ఏం చేస్తారు?. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ షర్మిలను ఎందుకు గుర్తించలేదు?. తెలంగాణలో పోటీ చేస్తానన్న షర్మిల ఎందుకు వెనకడుగు వేశారు?. ఏపీలో ఎవరికి ఆయుధంలా ఉపయోగపడాలని వచ్చారో అందరికీ తెలుసు. ఇదంతా చంద్రబాబు ఎత్తుగడే. అందుకే ఆ వర్గం మీడియా షర్మిలను భుజానికి ఎత్తుకుంది. చంద్రబాబు కుట్రలో చివరి అస్త్రంగా షర్మిలను ప్రయోగించారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగైంది. టీడీపీ వెంటిలేటర్‌పై ఉంది. గత ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు కాంగ్రెస్‌కు వచ్చాయి. చంద్రబాబుతో కుమ్మక్కై ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఏపీకి అన్యాయం చేసింది. ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగుతూనే ఉంది. ప్రత్యేక హోదాను ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్చలో పెట్టలేదు. దీనిపై షర్మిల కచ్చితంగా వివరణ ఇ?వ్వాల్సిందే. చంద్రబాబు తన హయాంలో ప్రజలకు ఏం చేశారో చెప్పలేకపోతున్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వైఎస్ జగన్ రాజీ పడరు. కేంద్రంతో సఖ్యతగా ఉండి సీఎం జగన్ రాష్ట్రానికి మేలు చేస్తున్నారు. చివరగా వైఎస్సార్ తనయురాలిగా, వైఎస్ జగన్ చెల్లెలిగా షర్మిలను అభిమానిస్తామని చెప్పుకొచ్చారు.

## షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లోకి మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,కలంకౌంటర్ :** అధికార వైసీపీకి రాజీనామా చేసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆదివారం వైఎస్ షర్మిల సమక్షంలో విజయవాడలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి వైఎస్ షర్మిల సాదరంగా ఆయనను ఆహ్వానించారు. తనతోపాటు శెట్టి గంగాధర్, మరి కొంతమంది వైసీపీ శ్రేణులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ క్రమంలో త్వరలోనే రాష్ట్ర కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు ఉంటాయని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. దీంతో ఏపీ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. ఈ కార్యక్రమానికి ముందు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ క్రమంలో ఏఐసీసీ ఇచ్చిన తీర్మానాన్ని గిడుగు రుద్రరాజు చదివి వినిపించారు. నేతలు, కార్యకర్తల హర్ష ధ్వానాల మధ్య షర్మిల బాధ్యతలు చేపట్టారు. ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులైన గిడుగు రుద్రరాజుకు షర్మిల ఆర్డర్ కాపీని అందజేయగా నేతలు, కార్యకర్తలు షర్మిలకు అభినందనలు తెలియజేశారు. టీడీపీ, వైసీపీ పాలనలో విసుగు చెందిన అనేక మంది ప్రస్తుతం కాంగ్రెస్ వైపు రావడానికి సిద్ధంగా ఉన్నారని ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. అంతేకాదు షర్మిల నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు వచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఓటు బ్యాంకును ఒక శాతం నుంచి వంద శాతానికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని రామకృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

జై శ్రీరామ్! ఆత్మీయ ఆహ్వానం జై శ్రీరామ్!



అయోధ్యలో రామ మందిరము నందు
శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమము
సందర్భంగా మచిలీపట్నం కోనేరు సెంటర్ నందు
హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో
శ్రీరామ కళ్యాణ మహోత్సవము
అత్యంత వైభవముగా వేలాది మంది భక్తుల
సమక్షంలో జరిగే ఈ కార్యక్రమానికి
హిందూ బంధువులందరికీ
సాదర స్వాగతం పలుకుతూ
ఈ సందర్భంగా ది. 22-1-2024 సోమవారం.
హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో కార్యక్రమాలు

ఉ॥ 9 గం॥లకు : చింతా రవి బాలకృష్ణ గారి శిష్యబృందం వారిచే కూచిపూడి, భరతనాట్యం.
ఉ॥ 10 గం॥లకు : సామాకుమారి మరియు చిట్టికుమారి గారి బృందంచే రామనామ సంకీర్తన మరియు భక్తి కీర్తనలు
ఉ॥ 11.30 ని॥ల : అయోధ్య నుండి బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠాపన
నుండి మ॥ 1 గం.వరకు కార్యక్రమం ఎల్.ఇ.డి స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం
మ॥ 2 గం॥లకు : సామూహిక భగవద్గీత పారాయణం
మ॥ 3 గం॥లకు : శ్రీ సాయి మల్లయ్య భజన సమాజం వారిచే భజన కార్యక్రమం
సా॥ 6 గం॥లకు : శ్రీ భద్రాద్రి రామాలయం నుంచి అఖండ జ్యోతులతో మహిళా మాతలు కోనేరు సెంటర్ వరకు ఊరేగింపు, జగన్నాధపురం రామాలయం నుండి పల్లకిలో స్వామివారి, అమ్మవార్ల కోనేరు సెంటర్ వరకు ఊరేగింపు కార్యక్రమం అనంతనం సీతారామ కళ్యాణం, ఘనాపాటి, వేద పండితులతో భక్తులకు ఆశీర్వచన కార్యక్రమం తదుపరి తీర్ధ ప్రసాద వినియోగం



# గుంటూరులో జనసేన జెండా ఎగరేద్దాం

● నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్





**గుంటూరు,కలంకౌంటర్ :** గుంటూరు నగర జనసేన పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ ఆధ్వర్యంలో నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, వీర మహిళలతో సమావేశాన్ని ఏర్పాటు చేసారు . ఈ సమావేశంలో నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ మాట్లాడుతూ రానున్న అతి కొద్ది రోజులలోనే ఎన్నికల ప్రక్రియ మొదలవుతున్న తరుణంలో మరింత బలంగా కమిటీల ద్వారా ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ ప్రజల్లోకి బలంగా వెళ్లి అధికారం దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని,నగరంలో ఉన్న నాయకులతో కలిసి ప్రతి ఇంటికి గాజు గ్లాస్ గుర్తును, పవన్ కళ్యాణ్ ఆశయాలను తీసుకువెళ్లి జనసేన పార్టీ ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు చింత రేణుక రాజు, కొండూరు కిషోర్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శులు, ఎడ్ల నాగమల్లేశ్వర రావు , కటకం శెట్టి విజయలక్ష్మి, సూరిశెట్టి ఉపేంద్ర , మరియు, నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ కమిటీ సభ్యులు, వీర మహిళలు, జన సైనికులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గా సంజీవరావు





**బాపట్ల,కలంకౌంటర్ :** బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శిగా మద్దాలి సంజీవరావు ని నియమించారు.

# ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ ఆలయ ప్రతిష్ఠ

● అల్లూరు నత్తల వారి పాలెంలో



**పిట్టలవాని పాలెర్(బాపట్ల జిల్లా), కలంకౌంటర్ :** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని అల్లూరు నత్తల వారి పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘము ఆలయ ప్రతిష్ట ఈనెల 26వ తేదీ అనగా శుక్రవారం ఉదయం 10 గంటలకు మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహక పెద్దలు తెలిపారు ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘము ఆలయ ప్రతిష్ట కు కులమతాలకు అతీతంగా పాల్గొని ప్రభువా దీవెనలు ఆయన కృపాకటాక్షాలను పాత్రులు కాగలరని ప్రత్యేక పిలుపునిచ్చారు ముఖ్య అతిథులుగా మోస్ట్ రైట్ రెవరెండ్ కే ఫెడ్రిక్ పరదేశి బాబు, రైట్ రెవరెండ్ కూరకులు రత్న మోహన్, చిన్నం కిషోర్ బాబు, కే. జోసెఫ్ కెరీ, బి. శారదా దేవి, డేటా. అశోక్ కుమార్, జి.జ్ఞానరాజు, దాసరి రవీంద్ర వర్మ, ఎమ్మెల్యే కోన రఘుపతి ఎంపీ నందిగామ సురేష్ మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ వేగేసిన నరేంద్ర వర్మ గ్రామ సర్పంచ్ ఉప్పు చెంచులక్ష్మి బడుగు ప్రకాష్ మాజీ సర్పంచ్ ప్రేమతో ఆహ్వానించువారు రెవరెండ్ ఎస్ కిరణ్ కుమార్ సంఘ కాపరి గ్రామ సంఘ పెద్దలు మేకల ఎలీషా కూచిపూడి చంద్రమోహన్ సలగల కిరణ్ కుమార్ బెజ్జం భూషణ్ రావు నత్తల ప్రసాద్ తురుమెళ్ళ ప్రసాద్ గుండాల గుండాల శేవిరయ్య నత్తల సురేష్ బడుగు దేవానంద్ మండే సూర్య ప్రకాష్ స్త్రీల సమాజం బెజ్జం కమల కుమారి నత్తల ఉషారాణి బడుగు రజిని బొలిమేర సరోజిని తురిమెళ్ళ ఉషారాణి ముకిరి మరియమ్మ గుండాల సుభాషిని ఆలయ కమిటీ నిర్వాహకులు యవనస్తులు సండే స్కూల్ చిన్నారులు

# షర్మిల వస్తే రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూపిస్తాం

● వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** రాష్ట్ర అభివృద్ధి గురించి షర్మిలకు ఏం తెలుసు. మాతో పాటు షర్మిల వస్తే రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూపిస్తామని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. వైఎస్సార్‌కు నిజమైన వారసులెవరో ప్రజలే నిర్ణయిస్తారని ఆయన చెప్పుకొచ్చారు. ఆదివారం విశాఖలో వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ షర్మిల తొలిసారి రాష్ట్రానికి వచ్చారు. రాష్ట్ర అభివృద్ధి గురించి ఆమెకు ఏమీ తెలియదు. పక్క రాష్ట్రం నుండి వచ్చి ఇక్కడ అభివృద్ధి జరగలేదంటే ఎలా?. వైఎస్సార్ పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చిన కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరారు. వైఎస్సార్ కుమారుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్యాయంగా జైలులో పెట్టిన కాంగ్రెస్‌లో ఆమె చేరారు. వైఎస్సార్‌కు నిజమైన వారసులు ఎవరో ప్రజలే నిర్ణయి-ంస్తారన్నారు. మొన్నటివరకు తెలంగాణ బిడ్డగా అక్కడ తిరిగారు. ఆమె అక్కడ ఎందుకు పోటీ చేయలేదు అనేది తెలియదు. షర్మిల కాదు ఎవరు వచ్చినా మా ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టలేరు. వైఎస్సార్ కుటుంబాన్ని సోనియా గాంధీ ఇబ్బందుల్లో పెట్టారు. ఢిల్లీ కాంగ్రెస్‌లో చేరి మమ్మల్ని టార్గెట్ చేయడం ఎంతవరకు కరెక్ట్ అనేది సమీక్షించుకోవాలి. అవినీతికి పాల్పడ్డ చంద్రబాబును షర్మిల ప్రశ్నించాలి. మేము ఎప్పుడు కూడా బీజేపీతో కాంప్రమైజ్ కాలేదు. 27 న భీమిలిలో ఎన్నికల శంఖారావాన్ని సీఎం జగన్ పూరిస్తున్నారు. రెండు లక్షల మంది 34 నియోజకవర్గాల నుండి హాజరవుతున్నారని తెలిపారు.

# ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో కోటి హనుమాన్ చాలీసా పారాయణం





**కందుకూరు,కలంకౌంటర్ :** కోటి హనుమాన్ చాలీసా పారాయణ యజ్ఞం లో భాగంగా 86 వ వారం ఆదివారం ఉదయం కందుకూరు లో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల లో ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణము, మణీ దీప వర్ణన 9 సార్లు పారాయణం జరిగింది. కంచర్ల రామయ్య, ధనలక్ష్మి, దంపతులు కార్యక్రమంలో పాల్గొని పంచామృత అభిషేకం పూజలు సీతా రామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి వారికి స్పటిక నందీశ్వర, శివ లింగం కు,శ్రీచక్ర అధిష్టాన దేవత కు నిర్వహించారు,గురుస్వామి హనుమత్ ప్రసాద్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చక్కా కేశవ, జయరామ్, జెపి స్వామి, పెద్దా రావు గురుస్వామి, శ్రీ రామ భక్త భవిష్యత్ బ్రహ్మ శ్రీ పంచముఖ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు,250 మంది విద్యార్థి నీ విద్యార్థులు పాల్గొన్నారు. అయోధ్య ప్రతిష్ట నేపధ్యం లో శ్రీరామ నామం ఒకొక్కరు 108 సార్లు శ్రీరామ రామ రామ అని జపం చేశారు. శరత్ రెడ్డి నిర్మించిన శివ లింగం ఆకారం మండపం అందరినీ అలరించింది. అందరూ కలిసి చేసిన శ్రీరామనామ జపం 27.000 అయోధ్య శ్రీ రామునికి సమర్పించడం జరుగుతుందని ట్రస్ట్ అధ్యక్షుడు హనుమంతరావు తెలిపారు. భవానీ బృందం చేసిన మణీ దీప వర్ణన పారాయణం అందరినీ అలరించింది. భక్తులకు కళాశాల యాజమాన్యం స్వామీ వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా షాపులు ముయ్యండి, శ్రీరాముని విగ్రహ ప్రతిష్టను వీక్షించండి..





**కందుకూరు,కలంకౌంటర్ :** నేడు మధ్యాహ్నం అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా జరిగే బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కందుకూరు పట్టణం శ్రీరాముని జండాలతో, ఫ్లెక్సీలతో శోభాయ మానంగా తయారయింది. పట్టణంలోని నేడు షాపుల వద్ద వడపప్పు పానకాన్ని భక్తులకు పంపిణీ చేయుటకు సిద్ధమయ్యారు. స్వచ్ఛందంగా మధ్యాహ్నం వరకు షాపులు మూసేసి శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టను టీవీల ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించి,దగ్గరలో ఉన్న రామాలయాన్ని సందర్శించి శ్రీరాముని అనుగ్రహం పొందాలని కందుకూరు శ్రీరామ భక్తులు పట్టణంలో ఆదివారం పెద్ద బజారు రామాలయం వద్ద నుండి, పామూరు రోడ్డు, కనిగిరి రోడ్డు లోని షాపుల వారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తన్నీరు మల్లికార్జున మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో శ్రీ అంకమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో అయోధ్యలోని శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారాన్ని ఎల్సిడి ద్వారా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అక్కడకు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదం అందజేస్తామని అన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామనితెలిపారు. పెద్ద బజారు నందు ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీ కోదండ రామునికి పుష్పయాగం నిర్వహిస్తామని,ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని భక్తులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి శ్రీకాంత్, పబ్బిశెట్టి శివ, మురారి శెట్టి శ్రీను,మోదడుగు నరసింహం, మొదట వెంకటేశ్వర్లు, చక్కా వెంకట కేశవరావు, కోట వెంకట నరసింహం, కొత్తూరి సుధాకర్ రావు, మెడికల్ షాప్ నరసింహం, ఇస్కాల మధుసూదన్ రావు, చన్నా రామాంజనేయులు, అలవల మాధవరావు, గుర్రం అల్లూరయ్య,ఓరుగంటి శంకర్, కొత్త బాలాజీ తదితరు ఆర్యవైశ్య నాయకులు, శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

# మంచి ముహూర్తం చూసుకుని త్వరలో జనసేనలో చేరతా : ఎంపీ బాలశౌరి

**విజయవాడ,కలంకౌంటర్ :** వైసీపీ హై కమాండ్‌పై అసంతృప్తిగా ఉన్న ఎంపీ బాలశౌరి పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇటీవల జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను హైదరాబాద్ లోని నివాసంలో బాలశౌరి కలిశారు. వీరి భేటీలో ఆయన రాజకీయ భవిష్యత్తుపై ఓ స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు బాలశౌరి కూడా తను చేరబోయే పార్టీపై స్పష్టత ఇచ్చారు. మంచి ముహూర్తం చూసుకుని త్వరలోనే జనసేనలో చేరతానని ఎంపీ బాలశౌరి తెలిపారు. మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆదివారం కుటుంబ సమేతంగా ఎంపీ బాలశౌరి దర్శించుకున్నారు. రానున్న ఎన్నికల్లో మచిలీపట్నం నుంచే జనసేన తరపున పోటీ చేస్తానని ఎంపీ బాలశౌరి ప్రకటించారు. బాలశౌరి మాట్లాడుతూ హైదరాబాద్‌లో పవన్ కళ్యాణ్‌ని కలిశానని, పలు అంశాలపై రెండు గంటలు పాటు చర్చించానని బాలశౌరి తెలిపారు. పోలవరం త్వరగా పూర్తయితే రాష్ట్ర రైతాంగానికి చాలా మేలు జరుగుతుందని, పవన్ నేతృత్వంలో ఆ పని పూర్తి అవుతుందని బాలశౌరి ధీమా వ్యక్తం చేశారు. తొలుత పులిగడ్డ- పెనుమూడి వారధి వద్ద నియోజకవర్గంలోకి ప్రవేశించిన బాలశౌరికి జనసేన, టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు.

# అంగన్వాడి కార్యకర్తలకు రేపటినుండి తొలగింపు ఉత్తర్వులు జారీ-జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** విధుల్లో జాయిన్ కానీ అంగన్వాడి కార్యకర్తలకు రేపటినుండి తొలగింపు ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్వాడి కార్యకర్తల నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం వారితో అనేకసార్లు చర్చలు జరిపిందని, వారి డిమాండ్లలో చాలావరకు ఆమోదించిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వారు కూడా వారి సంఘాలతో మాట్లాడి సమ్మె విరమించమని కోరడం జరిగిందని, శాఖా పరంగా అధికారులు కూడా వారితో పలుమార్లు మాట్లాడారని అన్నారు. నిబంధనల ప్రకారం వారికి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఆ మేరకు కొంతమంది విధుల్లో జాయిన్ అయ్యారని, అట్టివారిని మినహాయించి ఇంకా విధుల్లో జాయిన్ కాని వారికి రేపటినుండి తొలగింపు ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారు



(మొదటిపేజీ తరువాయి)

వచ్చాక ఒక్కసారైనా ప్రత్యేక హోదా కోసం ఉద్యమం చేశారా? అని ప్రశ్నించారు.

**ఆ పాపం జగన్‌దే :** రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాలేదంటే ఆ పాపం జగన్ దేనని షర్మిల మండిపడ్డారు. జగన్ 3 రాజధానులు అని ఒక్కటీ కూడా కట్టలేదని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని చేశారని దుయ్యబట్టారు. జగన్ నాలుగున్నరేళ్లలో రూ.6.5లక్షల కోట్ల అప్పులు చేశారని, ఏపీకి పదేళ్లలో పట్టుమని పది పరిశ్రమలైనా వచ్చాయా? అని నిలదీశారు. ఏపీ అప్పులు రూ.10 లక్షల కోట్లు అంటున్నారని, ఇంత అప్పు చేసినా ఏపీలో అభివృద్ధి భూతద్దంలో చూసినా కనిపించడం లేదన్నారు. ఏపీకి రాజధాని నిర్మాణం లేదు. కనీసం ఒక్క మెట్రో కూడా నిర్మాణం చేయలేదని మండిపడ్డారు. ఈ పదేళ్లల్లో పది పెద్ద పరిశ్రమలు అయినా కనీసం వచ్చాయా? అని ప్రశ్నించారు. పాలకులు ప్రత్యేక హోదా తేవడంలో విఫలమయ్యారన్నారు. ఐదేళ్లు హోదా అని కాంగ్రెస్ అంటే బీజేపీ పదేళ్లు ఇస్తాం మంటున్నారు. జగన్ సీఎం అయ్యాక ఒక్కసారైనా హోదా కోసం నిజమైన ఉద్యమం చేశారా? అని నిలదీశారు. నేడు హోదా కాదు. కనీసం స్పెషల్ ప్యాకేజీ కూడా లేదని షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం విషయంలో జగన్ ప్రజలను మోసం చేశారని షర్మిల ఆరోపించారు.

**ఏపీపై బీజేపీ కపట ప్రేమ :** బీజేపీ ఏపీపై కపట ప్రేమ చూపించడమే తప్ప చేసిందేమీ లేదని షర్మిల మండిపడ్డారు. లక్షల మందికి ఉద్యోగాలు అన్న బీజేపీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందని ప్రశ్నించారు. నేడు అప్పు లేని రైతు ఎవరైనా ఉన్నారా చూపించాలని నిలదీశారు. రైతుల ఆత్మహత్యలపై ఎవ్వరూ పట్టించుకోవడం లేదన్నారు. విదేశాలలో ఉన్న నల్లధనం మొత్తం తీసుకువస్తామని మోడీ చెప్పలేదా. ఎంత తెచ్చారు. పేదల చేతుల్లో ఎంత పెట్టారని ప్రశ్నించారు. ఇంత మోసం చేసిన బీజేపీనీ ఎలా నమ్మాలని నిలదీశారు. దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే వీరు చేసిందన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా వస్తే పన్ను రాయతీలు, ఇతర సౌకర్యాలు వస్తాయని చెప్పారు. పరిశ్రమలు వస్తే బిడ్డలకు ఉద్యోగాలు కూడా వచ్చేవని తెలిపారు. పదేళ్లల్లో ప్రత్యేక హోదా రాకపోవడం కాదు. పాలకులు తేలేకపోయారని షర్మిల ధ్వజమెత్తారు.

# అందరికీ ఆహ్వానం



**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** అయోధ్య లో శ్రీరాములు వారి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మచిలీపట్నం లో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో శ్రీరామ సహస్ర నామర్చన.... ప్రసాదం వినియోగం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం అధ్యక్షుడు మామిడి మురళీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి మోటమర్రి బాబా ప్రసాద్, ఉపాధ్యక్షుడు సామా కాంతా రావు, జాయింట్ సెక్రటరీ బైసాని హయాగ్రీవరావు, కోశాధికారి ఉడత్తు శ్రీనివాసరావు తెలిపారు. నగరంలో ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు విజ్ఞప్తి చేశారు.



నిజాంపేట ఆది వనవలమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర , మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ ధర్మకర్త నూతి వీర వెంకట సత్యనారాయణ (రమణ) తదితరులు.

–మచిలీపట్నం,కలంకౌంటర్ :

# శ్రీ విజయ సీతా రామాంజనేయ మందిరంలో ప్రత్యేక పూజలు







**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** జవ్వారుపేట శ్రీ విజయ సీతారామాంజనేయ మందిరంలో ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు, ఊరేగింపు, మహిళల కోలాట ప్రదర్శన జరిగాయి. అయో ధ్యలో శుక్రవారం జరిగే రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం మందిరంలో స్వామివారికి చామంతులు అర్చన, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ, నిర్వహించనున్నట్లు భక్త బృందం కన్వీనర్ కారుమూరి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ పాలకవర్గ సభ్యులు పువ్వాడ రామ్ ప్రసాద్, దేవత ఆదిశేష నారాయణ పర్యవేక్షించారు.

# కష్టేఫలి విజయానికి మూలం - లెఫ్ట్ నెంట్ రమణయ్య



**కందుకూరు,కలంకౌంటర్ :** కష్టేఫలి నానుడికి తానే తార్కాణమని, సాధారణ కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఆఫీసర్ స్థాయికి ఎదిగానని రిటైర్డ్ లెఫ్ట్ నెంట్ రమణయ్య ఉద్బోధించారు. క్రమశిక్షణ ఉన్నత స్థాయికి మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఆదివారం సీనియర్ ఎన్.సి.సి కాడేట్స్ కు జూనియర్స్ ఏర్పాటుచేసిన వీడ్కోలు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సందేశమిచ్చారు. అనతి కాలంలోనే ప్రకాశంలో ఎన్.సి.సి ఎదుగుదలకు ప్రధాన కారణం విద్యార్థుల క్రమశిక్షణగా ఆయన అభివర్ణించారు. ఎన్.సి.సి కి ఎంపికైన విద్యార్థుల అవిరళ కృషి, చిత్తశుద్ధి ఉన్నతాధికారుల దృష్టిలో ఉన్నందున అనుహ్యంగా కాలేజీకి కూడా ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందని రమణయ్య ప్రశంసించారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ అకడ మిక్స్, ఉద్యోగ, ఉపాధితో పాటు ఎన్.సి.సి నీ కూడా తమ కాలేజీ అగ్రభాగాన ఉండేందుకు కృషి చేస్తున్నామన్నారు. తమ లక్ష్యానికి ఎన్.సి.సి క్యాడేట్స్ ఇస్తున్న తోడ్పాటు కూడా ఎనలేనిదన్నారు. ట్రిక్కింగ్, ఫైరింగ్, తదితర కార్యక్రమాలలో తమ విద్యార్థుల బాగ స్వామ్యానికి ఎన్.సి.సి ఆఫీసర్లు హిమామ్, సంతోష్ లు సహకారం మరువలేనిదని రామయ్య పేర్కొన్నారు. ఇప్పటికే కొందరు సీనియర్ అండర్ ఆఫీసర్లుగా ఎంపికయ్యారని వారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులను కూడా కార్పొరేట్ జాబ్స్ కు దీటుగా అండర్ ఆఫీసర్ లాంటి ఉద్యోగాలకు ప్రోత్సహిస్తామని కాలేజీ ఎన్.సి.సి నిర్వాహకుడు. ఎస్.ఎన్ మీరావలి భరోసా ఇచ్చారు సుదూర ప్రాంతాల్లో జరిగే ఈవెంట్స్ కి కూడా తమలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తూ ఎదుగుదలకు సహకరిస్తున్న కరస్పాండెంట్ రామయ్యను విద్యార్థులు,ఆఫీసర్లు శాలువాతో సత్కరించారు.






# కరగ్రహారం గ్రామంలో కొల్లు రవీంద్ర సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన గ్రామస్థులు

-మచిలీపట్నం,కలంకౌంటర్ :









**మచిలీపట్నం కోనేరు సెంటర్ లో అయోధ్య శ్రీరామ ప్రాణ ప్రతిష్ట సందర్బంగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలోకార్యక్రమాలు జరిగే సభా స్థలి వద్ద ఐక్యవేదిక ప్రతినిధులు సమావేశం దృశ్యం.**

-మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :



**హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేడు నగరంలో వున్న షుమారు 111 రామాలయాలకు లడ్డు, శేషవస్త్రం అందజేయ-ఎబోతున్నట్లు ప్రతినిధులు తెలిపారు**

-మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :

# ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ ఐక్యత చాటాలి



**ఒంగోలు, కలంకౌంటర్ :** జిల్లాలో ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ ఐక్యత చాటాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ అన్నారు.ఒంగోలులోని కాపు కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన ప్రకాశం జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాటాడుతూ గత 17 సంవత్సరాలుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా సేవలందిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో జీతాలు పెరగలేదని అన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా జీతాలు పెంచాలని , మండల స్థాయిలో బదిలీ సౌకర్యం కల్పించాలని , ఫీల్డ్ అసిస్టెంట్ లందరినీ ఎఫ్టీఈలుగా గుర్తించాలని , అర్హత ఉన్న వారికి పదోన్నతులు కల్పించాలని , మునిసిపాలిటీలలో కలిసిన పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళున్నామన్నారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని ఫీల్డ్ అసిస్టెంట్ లందరూ ఐక్యంగా ఉండి పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బేస్తవారిపేట మండలం సలకలవీడు పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ చింతం కోటయ్య యాదవ్ తెలుగు సాహిత్యంలో చేసిన కృషికి గాను నార్త్ ఢిల్లీ కల్చరల్ అసోసియేషన్ వారు ఇటీవల హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక చేసి ప్రశంసా పత్రం అందించారు. అందుకు గాను కోటయ్య యాదవ్ ను ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ చేతుల మీదుగా ఘనంగా ఈ కార్యక్రమంలోసన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొప్పోలు రామకృష్ణ , ఉపాధ్యక్షుడు ఎక్కంటి అక్కిరెడ్డి , ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి పుల్లయ్య , కార్యదర్శులు అంబవరపు కృష్ణారెడ్డి , పేరం వెంకట్రావు , పొన్నగంటి మహేంద్ర , కలిగిరిజి శ్రీ రామాంజనేయులు, మేడ సుబ్బారావు, గురవారావు, పిక్కిలి రమణయ్య , అంబటి వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పడుచూరి వెంకటేశ్వర్లు సేవలు ఎనలేనివి దేవకి వెంకటేశ్వర్లు





**గుంటూరు,కలంకౌంటర్ :** పడుచూరి వెంకటేశ్వర్లు సేవలు ఎనలేనివి అని వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు అన్నారు. అమరావతి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం నందు ఏర్పాటుచేసిన స్వర్గీయ పడుచూరి వెంకటేశ్వర్లు గారి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణతో కలిసి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వర్గీయ పడుచూరి వెంకటేశ్వర్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా, అమరావతి శ్రీ వాసవి నిత్య అన్నదాన వానప్రస్తాశ్రమ సేవా సమితి అధ్యక్షులుగా, హాస్య ఖండంలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గుంటూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా అనేక పదవులు అలంకరించి, పదవులకే వన్నె తెచ్చిన ఆర్యవైశ్య నాయకులు పడుచూరి వెంకటేశ్వర్లు సేవలు ఎనలేనివేని అన్నారు. అలాంటి వ్యక్తుల దగ్గర నుంచి మనమందరము ఎంతో కొంత నేర్చుకోవాలని దేవకి అన్నారు. అటువంటి గొప్ప వ్యక్తి మరణం తర్వాత ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి మాజీ సర్పంచ్ నిమ్మ విజయ సాగర్ బాబు, అమరావతి నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు చలవాది మల్లికార్జున్ రావు,ప్రధాన కార్యదర్శి ఎల్ఎస్ఆర్ ఆంజనేయులు, కోశాధికారి తడవత్తి రాంబాబు, ఆర్యవైశ్య నాయకులు ఆతుకూరి ఆంజనేయులు, తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రసిద్ధి చెందిన లా యూనివర్సిటీలో మచిలీపట్నం విద్యార్థికి సీటు






మచిలీపట్నం,కలంకౌంటర్ : అమెరికాలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన టెక్సాస్ లోని ఏ అండ్ టి యూనివర్సిటీలో మచిలీపట్నం చెందిన ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ కుమారుడు లంకిశెట్టి సాయి ఫణి సంతోష్ కు మాస్టర్ ఆఫ్ లా లో సీట్ లభించింది.భారతదేశానికి నలుగురికే అవకాశం ఇచ్చిన యూనివర్సిటీలో దక్షిణ భారతదేశము నుండి లంకిశెట్టి సాయి ఫణిసంతోష్ ఎంపిక కావడం పట్ల న్యాయవాదులు హర్షం చేశారు. మచిలీపట్నం హిందులా కళాశాలలో 2023లో లా డిగ్రీ పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్లో సంతోష్ న్యాయవాదిగా కూడా పేరు నమోదు చేసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ నుండి మాస్టర్ ఆఫ్ ల టెక్సాస్ లో చదివే అవకాశాన్ని సంతోష్ పొందటం అభినందనీయం .సంతోష్ తన విద్యాభ్యాసాన్ని మచిలీపట్నం లిటిల్ ఫ్లవర్ ది లీడర్ స్కూల్లోనూ ఇంటర్ వాగ్దేవి కాలేజీలోనూ డిగ్రీ ఆంధ్ర యూనివర్సిటీ లో పూర్తి చేశారు.లా సెట్ లో మంచి ర్యాంకు సాధించి లా డిగ్రీ నిమచిలీపట్నం లో పూర్తి చేశారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పనిచేసి ప్రస్తుతం 12 మంది జూనియర్స్. తో మచిలీపట్నంలో ప్రాక్టీస్ చేస్తున్న లంకిశెట్టి బాలాజీ కుమారుడు సంతోష్ కు అపురూప అవకాశం రావడంపట్ల న్యాయవాదులు హర్షంవ్యక్తం చేస్తున్నారు.ఏ అండ్ టి యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ లా లో ఎం.ఎల్ చేస్తున్న సంతోష్ రాబోయే రోజుల్లో భారతదేశంలో న్యాయ వ్యవస్థలో క్షేత్రస్థాయి నుండి మార్పులు రావాలని పేదవాడికి న్యాయం అందాలని అందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.భారతదేశంలో సుప్రీంకోర్టులో తన వాణి వినిపించి. న్యాయమూర్తిగా సేవలందించాలనేదె తన జీవిత ఆశయమని తెలియజేశారు. 24 సంవత్సరాల సంతోష్ ప్రపంచంలోనే పేరుందిన యూనివర్సిటీలో సీటు సంపాదించడం గొప్పతనం.సంతోష్ తన కోర్సులు పూర్తిచేసి భారతదేశంలో న్యాయ వ్యవస్థలో సమగ్రంగా మార్పులు కోసం సేవలు అందించాలని కోరుకుంటున్నా నారు.సంతోష్ తల్లి లంకిశెట్టి వనజ మచిలీపట్నం 15వ డివిజన్ కౌన్సిలర్ గా పనిచేశారు.సోదరి నాగసాయి శ్రావణి ఐబిఎం లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తుండగా బావ ఇండియన్ నేవీలో విశాఖపట్నంలో సేవలందిస్తున్నారు.ప్రపంచ స్థాయి లో సీట్ సంపాదించినదుకు ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ చిదంబరం.,బార్ కౌన్సిల్ మెంబెర్ చిత్రర్వ్ నాగేశ్వరరావు,టి.టి.డి సీనియర్ అడ్వకేట్ రఘు,స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు ఎల్ ఎస్ ఎస్ వి డీ హనుమంతరావు.,ఎల్ సత్యనారాయణ,రాజమండ్రి బార్ సీనియర్ అడ్వొకేట్ అంబటిమురళి కృష్ణా అభినందనాలు తెలియచేసినారు

# గవర్నర్‌తో హెచ్‌సీఏ చీఫ్ జగన్‌మోహన్ రావు భేటీ : టెస్టు మ్యాచ్‌కి తమిళిసైకు ఆహ్వానం

హైదరాబాద్,కలంకౌంటర్ : ఈనెల 25 నుంచి ఉప్పల్ స్టేడియంలో జరగనున్న భారత్-ఇంగ్లండ్ తొలి టెస్టు మ్యాచ్‌కు విచ్చేయాల్సిందిగా తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్‌రావు ఆహ్వానించారు. రాజ్‌భవన్‌లో ఆమెను కలిసిన జగన్‌మోహన్‌రావు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా హెచ్‌సీఏ నూతన కార్యవర్గ సభ్యులను తమిళిసైకు జగన్‌మోహన్‌రావు పరిచయం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగుల కుటుంబాలను మ్యాచ్‌కు ఉచితంగా అనుమతించడం, ఇతరత్ర ఏర్పాట్లు గురించి ఆమెకు జగన్‌మోహన్ రావు వివరించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ మ్యాచ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు కష్టపడి పని చేయాలని, అభిమానులకు ఎలాంటి లోటు పాట్లు కలగకుండా అద్భుతంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ భేటీలో హెచ్‌సీఏ



ఉపాధ్యక్షుడు దల్జిత్ సింగ్, కోశాధికారి సీజే శ్రీనివాస్, సహాయ కార్యదర్శి బసవరాజు, కౌన్సిలర్ సునిల్ పాల్గొన్నారు.















Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com